18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 19 నవంబర్ 2024 : పేజీలు 8

## పులివెందుల కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేసిన కృష్ణారెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : వైయస్ వివేకానంద రెడ్డి పిఏ కృష్ణా రెడ్డి పులివెందుల కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు దాఖలు చేశారని డి.ఎస్.పి మురళి విచారణ నిమిత్తం వారి ఇంటి వద్దకు రావడం జరిగిందని తెలిపారు వివరాల్లోకి వెళితే పులివెందుల వైఎస్ వివేకానంద రెడ్డి పిఏ కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లిన పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తన సిబ్బందితో వెళ్లి కృష్ణారెడ్డి స్టేట్మెంట్ వాయిస్ రికార్డ్ చేయడం జరుగుతుందని గత ఏడాది సునీత రాజశేఖర్ రెడ్డి, సీబీఐ అధికారి రామ్ సింగ్‌లపై కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారని, మళ్లీ పులివెందుల కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేసిన కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పట్లో ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు, తాజాగా కృష్ణారెడ్డి స్టేట్మెంట్ రికార్డ్ చేస్తుండడం పై ప్రాధాన్యత సంతరించుకుంది. న్యాయవాదుల సమక్షంలో కృష్ణారెడ్డినీ పలు విషయాలను డీఎస్పీ మురళి నాయక్ తన సిబ్బందితో విచారిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే

**కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్.వర్మ**



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన భారత ప్రభుత్వం.. దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడుతోందని.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్. వర్మ పేర్కొన్నారు. "సామాజిక్ అధికారిత షివిర్" కార్యక్రమంలో భాగంగా.. సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలోని నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాలులో.. ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా.. అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మల మడుగు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరు కాగా... వర్చువల్ ద్వారా.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్.వర్మ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్. వర్మ మాట్లాడుతూ.. సామాజిక సాధికారిత శివిర్ కి విచ్చేసిన మీ అందరితో మాట్లాడడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో దివ్యంగులు కూడా.. ఒకరుగా ఉండాలన్న.. సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు. మూడేళ్ళ క్రితం వైఎస్ఆర్ కడప జిల్లా యంత్రాంగం సహకారంతో దివ్యంగులకు అవసరాన్ని గుర్తించి అవసరమైన వారందరికీ ఉపకరణాలను అందించడం జరిగిందన్నారు. దివ్యాంగులు మన సోదరులు వారి జీవితాలను స్వతంత్రులుగా చేయడం, వారిని గౌరవంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పేదలు, రైతులు, మహిళల సాధికారితతో పాటు దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. 'సుగమ్య భారత్' ద్వారా దేశంలోని 35 అంతర్జాతీయ, 55 డొమెస్టిక్ విమానాశ్రయాల్లో, 709 రైల్వే స్టేషన్లు, 642 బస్టాండ్లలో 29 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా.. దివ్యంగులకు సౌకర్యాలు, సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. దేశంలోని 2.60 లక్షల మంది దివ్యంగ విద్యార్థుల కోసం 879 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే.. బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఆలింకో సంస్థ అన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో 1,235 మంది దివ్యంగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యంగులు.. ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే.. కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. అదే ఆశయంతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యంతో దివ్యంగులకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ గొప్ప పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మ వర్చువల్ విధానం ద్వారా పాల్గొనడం సంతోషించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, ఆలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్డీవో సాయిశ్రీ, డీఈవో మీనాక్షి, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.




**అడ్డదారిలో స్వాహాకు యత్నాలు.. - స్మశాన రక్షణ గోడ కూల్చివేత..**

**రెవిన్యూ రికార్డులు చూస్తే మైండ్ బ్లాక్.. - ప్రభుత్వ కట్టడాలను కూల్చే ధైర్యం ఎవరిచ్చారో ..**

**పెద్దల ప్రోత్సాహంతోనే ధ్వంసం చేశారా? - పుల్లంపేట ప్రజల మనోభావాలతో పనిలేదా?**

**తోపు పరంబోకు పట్టా ఎలా అయిందో..**

అడ్డదారిలో దోచుకోవడం మొదలుపెడితే అది ఊరైన, స్మశానం అయినా వారికి ఒక్కటే. మరి ఎక్కడైనా ప్రభుత్వానికి సంబంధించి తోపులు, గయాలు, పోరంబోకుల భూములు కనిపిస్తే కబ్జా రాయుళ్లు అధికారుల బలహీనతను సొమ్ము చేసుకుంటూ దోచుకోవడం చాలా చూసే ఉంటాం. అయితే శవాల దగ్గర కూడా పేలాలు ఏరుకునే బ్యాచులు కొన్ని ఉంటాయి. అవి స్మశానానికి అనుకుని ఉన్న తోపు పోరంబోకు భూములను కూడా అడ్డదారిలో స్వాహా చేసేందుకే కంకణం కట్టుకొని, అడ్డదారిలో రికార్డులు సృష్టించుకుని, తమ ప్రభుత్వం కానప్పుడు చడీ చప్పుడు లేకుండా ఉండి ప్రస్తుతం తమ ప్రభుత్వం రావడంతో ప్రజల మనోభావాలను కూడా లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో పుల్లంపేట మండల కేంద్రంలోని స్మశాన వాటికకు రక్షణ లేకుండా పోయింది. మరి ఇంత ధైర్యంగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన రక్షణ గోడను ధ్వంసం చేసిన వారి వెనక బలమైన శక్తులే ఉన్నాయని పుల్లంపేట ప్రజలు కోడై కూస్తున్నారు.

4లో

## ప్రజా సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరపాలక ప్రజా సమస్యల పరిష్కరించి ప్రజా సమస్యల పరిష్కార వేదికను కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ సోమవారం కమిషనర్ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో శాఖధిపతులు మరియు నగర పాలక అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణలో మొత్తం 28 అర్జీలు వచ్చినవి. అందులో ఇంజనీరింగ్ విభాగం యొక్క అర్జీలు 13 వచ్చినవి టౌన్ ప్లానింగ్ విభాగం యొక్క అర్జీలు 6 వచ్చినవి. రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు 6 వచ్చినవి .హెల్త్ విభాగం యొక్క అర్జీలు మూడు వచ్చినవి. వచ్చినటువంటి అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాలని విభాగాల వారీగా వచ్చిన టువంటి అర్జీలను శాఖధిపతులు వాటికి కేటాయించిన సమయంలో గా పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదే శించారు. అర్జీల పరిష్కరణ నందు అధికారులు ఆ యొక్క స్థలానికి వెళ్లి పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటూ ఆ యొక్క సమస్యలను పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా నగరపాలక అధికా రులకు ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం , డిప్యూటీ కమిషనర్ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ స్వామి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

# కలసపాడులో ఘనంగా శ్రీ గౌరమ్మ నిమజ్జనం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు లో ఆదివారం శ్రీ గౌరమ్మ నిమజ్జనం ఘనంగా జరిగింది.శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం "పసుపుతో" ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ గౌరమ్మను మహిళలు అమ్మవారి శాల నుండి స్థానిక తెలుగు గంగ కాలువ వరకు భజనలు, శ్రీ గౌరమ్మ నామస్మరణతో ఊరేగింపు గా తీసుకువెళ్లారు. భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తెలుగు గంగ కాలువలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మనం - మన గ్రంధాలయం అంశం పై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం చెన్నూరు గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "మనం - మన గ్రంథాలయం "అనే అంశం పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో దాదాపు 60 మంది పాఠశాల విద్యార్థులు పాఠశాల డ్రాయింగ్ టీచర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కే. హరికృష్ణ మాట్లాడుతూ విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాలు ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలయాలన్నారు. విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారెందరో ఉన్నారు.కంప్యూటర్ యుగంలో కూడా పుస్తక పఠనంపై విద్యార్థులు,యువత మొగ్గు చూపుతున్నారని విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించు కోవాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ డ్రాయింగ్ టీచర్ ఏ.వి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు వై.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని 6 వ వార్డు లోని క్రాంతి నగర్లో సోమవారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాగేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఆదేశానుసారం ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరి దగ్గర మంచి స్పందన లభిస్తూ రెండు 250 పైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయని, ప్రతి ఒక్క కార్యకర్త 100రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకొని ఐదు లక్షల వరకు ప్రమాద బీమా పొందగలరని తెలిపారు.

# అత్యవసర సేవలకు సమ్మెబాట

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 25 నుంచి 108 ఉద్యోగులు సమ్మె.



తొండూరు, మేజర్‌న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం 108 ఉద్యోగులు పోరుబాట పట్టాలని నిర్ణయించుకున్నార్ను బాబు ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేద్ను దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తమ సమస్యల పరిష్కారం కోసం 108 ఉద్యోగులు ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమయ్యార్ను ఈ మేరకు ఏపీ 108 సర్వీస్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ సోమవారం స్థానిక తహసీల్దార్ బి రామచంద్రుడుకి వినతి పత్రం అందజేశార్ను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 ఉద్యోగులు సమ్మెకు ముహూర్తం ఖరారు చేశార్ను దీంతో అత్యవసర సేవలు బ్రేకులు పడనున్నాయ్ను జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు 15000 కిలోమీటర్లు తిరిగి 40 వాహనాలు వందకు పైగా అత్యవసర కేసులను ఆసుపత్రులు చేరుస్తూ,ప్రాణాలను కాపాడుతున్నాయి. ప్రధానంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారు, గర్భిణీలు, ఇతరత్ర అత్యవసర కేసులకు ఈ సేవలను అధిక సంఖ్యలో వినియోగిస్తున్నారు. అయితే ఈ సమ్మె కారణంగా వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోనున్నాయి. ఉద్యోగులంతా రోడ్డుపైకి రానున్నార్ను వాహనాలు సైతం కదిలే పరిస్థితి కల్పించడం లేద్ను అయితే ప్రభుత్వం ఏమేరకు స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంద్ను ఈ సమావేశంలో ఇమంటీలు భూమిరెడ్డి గిరిధర్ రెడ్డి రామాంజనీయ రెడ్డి పైలట్ సలీమ్ సురేష్ గోవర్ధన్ పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు



కడప, మేజర్‌న్యూస్: కడప నగరంలోని 10వ డివిజన్ ఇంచార్జ్ పట్నం వెంకటరమణ ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్‌లు కృష్ణరెడ్డి. రెడ్డయ్య. శివప్రసాద్. శేషాద్రి. శ్రీనివాస్. టీడీపి కార్యకర్తలు ఆధ్వర్యంలో కడప టీడీపి ఎమ్మెల్యే రెడ్డప్పా గారి మాధవి రెడ్డి,10వ డివిజన్ ఇంచార్జ్ పట్నం వెంకటరమణ ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్‌లు కృష్ణ రెడ్డి. రెడ్డయ్య. శివ ప్రసాద్. శేషాద్రి. శ్రీనివాస్. మరియు టీడీపి కార్యకర్తలు ఆధ్వర్యంలో కడప టీడీపి ఎమ్మెల్యే రెడ్డప్పా గారి మాధవి రెడ్డి,జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు అధికసంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టీడీపీ కార్యకర్తలకు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

## అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు ఫిర్యాదు దారులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# వరకట్నం వేధింపుల కేసులో భర్తకు ఐదేళ్లు జైలు శిక్ష

## రూ. 3.09 లక్షల జరిమానా

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప పులివెందుల పట్టణం జెండామాను వీధిలో ఉంటున్న గూడుబాయి అల్లాబకాష్ తన ఏకైక కుమార్తె రేష్మాను పులివెందుల పట్టణం జెండామాను వీధికి చెందిన షేక్ మహబూబ్ బాషా కుమారుడు మహమ్మద్ రఫీకి ఇచ్చి 19.10.2008లో వివాహం చేసినట్లు, కట్నం కింద 22 తులాల బంగారం, రెండు లక్షల రూపాయలు నగదు ఇచ్చి వివాహం చేశారు. వివాహమైన మూడు సంవత్సరాల కాలం కలిసిమెలిసి ఉన్నట్లు, వారికి ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నట్టు, ముద్దాయి తాగుడుకు బానిసగా మారి ప్రతి చిన్న విషయానికి గొడవ పడుతూ అదనపు కట్నం కోసం శారీరకంగా మానసికంగా వేధించేవాడు. ముద్దాయికి అతని తల్లిదండ్రులు సహకరిస్తూ ఉండినట్లు, ముద్దాయికి 3 లక్షల అదనపు కట్నం ఇచ్చినట్లు, రేష్మ 01.02.2018న రాత్రి సుమారు 10:45 గంటల ప్రాంతంలో తల్లిదండ్రులకు ఫోన్ చేసి తన భర్త,అత్తమమాలు తనను కొడుతూ వేదించుతున్నారని, తాను చనిపోతున్నాని చెప్పి ఫోను చేసినట్లు తర్వాత అమ్మాయి తల్లి తండ్రులు బంధువులు రాత్రి 11 గంటలకు పోయి చూడగా ఇంటి పై కప్పుకు ఉరి వేసుకుని రేష్మ చని పోయినట్లు గుర్తించారు. మృతురాలి సోదరుడు హబీబుల్లా ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ గోపినాథ్ రెడ్డి సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు పై విచారించి అప్పటి పులివెందుల సి.ఐ కె. పుల్లయ్య ముద్దాయి ని అరెస్టు చేశారు. కేసు పూర్వాపరాలు కోర్టుకు సమర్పించారు. ఈ కేసును విచారించిన అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అదనపు సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూషా కుమారి నేరము రుజువు కావడంతో ముద్దాయి మహమ్మద్ రఫీ(38)కి 5 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, మూడు లక్షల తొమ్మిది వేల రూపాయల జరిమాన, జరిమానా చెల్లించని ఎడల ఒక సంవత్సరం శిక్ష విధించారు. ప్రోసెక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఊటుకూరు శేషయ్య వారు వాదించారు. సాక్ష్యాధారాలతో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు అభినందించారు.

# శివ నామస్మరణతో మార్మోగిన చదిపి రాళ్ల శివాలయం



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండలంలోని చదిపిరాల గ్రామంలో వెలసిన అతి పురాతనమైన ఎంతో మహిమగల శ్రీ అగస్టేశ్వర స్వామి శివ ఆలయంలో శివనామస్మరణతో మారుమోగింది కార్తీక మాసంలో మూడవ సోమవారం కావడంతో శివుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.. కార్తీక మాస దీపోత్సవం వెలిగించి.. శివుడిని దర్శనం చేసుకున్నారు.. ప్రత్యేక పూజలు నిర్వహించారు అతి పురాతనమైన ఆలయం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ పూజారులు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. చదిపిరాళ్లలోని అగస్తేశ్వర ఆలయం ఆకట్టుకుంటోంది. శివాలయం విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. పూర్వం అగస్తేశ్వర మహాముని శివలింగాన్ని ప్రతిష్ఠించారు. అది పుట్టలా మారుతుంది. దానిపై ఓ ఆవు ప్రతి రోజు పాలు పోస్తుంటుంది. అది చూసిన కాపరి గొడ్డలిని ఆవు పైకి విసురుతాడు. అది పుట్టలో ఉన్న శివలింగం వీపు భాగాన తగిలిందని చెబుతున్నారు. అంతేకాకుండా ఆ శివలింగానికి తల, జడలు ఉన్నట్లు పేర్కొంటారు. ఈ సందర్భంగా ఆలయం కు విచ్చేసిన భక్తులకు పానేటి గురుమూర్తి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. మూడవ సోమవారం పురస్కరించుకొని అదేవిధంగా భక్తుల సహకారంతో ఉదయం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఏపీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు

## ఐటీ హబ్ గా మదనపల్లెను తీర్చిదిద్దుతాం - ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ వైకాపా పాలనలో ఐదేళ్లపాటు ఏపీ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారని,అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రుల జీవనాడి అయినా పోలవరాన్ని త్వరితగతిన పూర్తిచేసి రాయలసీమకు తాగు,సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఇక మదనపల్లి నియోజకవర్గం బెంగళూరు - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు దగ్గరగా ఉందని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడానికి కార్యాచరణ చేపడుతున్నామన్నారు.అదేవిధంగా మదనపల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.సీటీఎం రోడ్డు విస్తరణతోపాటు సిటిఎం రోడ్ శివాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి వేయడానికి 12 కోట్లతో నివేదికలు సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు.సీఎం సానుకూలంగా స్పందించి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.నిధులు వచ్చిన వెంటనే రోడ్లు, బ్రిడ్జిలు, పట్టణ,నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపడతానని తెలిపారు. అదేవిధంగా హార్సిలీహిల్స్,మదనపల్లి పట్టణాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేస్తున్నామని,అర్థరహితమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), షంషీర్, ఎస్.ఏ. మస్తాన్ ఎస్.ఎం రఫీ,రాటకొండ గుర్రప్ప నాయుడు,రామిశెట్టి నీలకంఠ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,నవీన్ చౌదరి,రాటకొండ మధుబాబు, నాదేళ్ల శివన్న,కమలా మర్రి కృష్ణ,బొమ్మిశెట్టి పురుషోత్తం,మోడెం సిద్ధప్ప,బీదం గురునాథ్ యాదవ్,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, మాకినేని చంద్రశేఖర్,చల్లా నరసింహులు,పెంచుపాడు స్వామి,జెసిబి మధుసూదన్ రెడ్డి,జెసిబి వేణు,బాబా,దుబ్బిగాళ్ల భాస్కర్,చుక్కా విజయ్ కుమార్,జోళపాలెం దేవేంద్ర (చిన్ని),రెడ్డి రాయల్స్,పూల మురళి, మంజునాథ్, పులి మహాలక్ష్మి, హసీనా,జాఫరన్నీషా,జయచంద్ర,జీవి నాయుడు,రైస్ మిల్ శశి,నౌషాద్ బాషా,కంచర్ల మల్లికార్జున నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పీలేరు, మేజర్‌న్యూస్ : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా సోమవారం ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయంనందు పీలేరు కవి సమ్మేళనం కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జడ్పి మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉపయోగల గురించి, వాటి విశిష్టత గురించి గ్రంథాలయ ముఖ్య ఉద్దేశం గురించి, వాటిని మనం ఏవిధంగా ఉపయోగించుకోవాలి .అనే అంశం మీద పూర్తిగా వివరించి విశిధికరించి పద్యాలతో పాటలతో వివరించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథ్రాలయంలో పిల్లలందరూ సభ్యత్వం తీసుకోవాలిని సూచిస్తూ పిల్లలను ఉత్తేజ పరచడానికి సురేంరరెడ్డి, భాస్కర్, ,సరస్వతి శ్రీరాములు రాజు, భాస్కర్ గ్రంథాలయమునందు సభ్యత్వం. జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రంథయాధికారి అమరనాథ్, మంజులకవి , మురళీధర్ రాజు , సరస్వతి శ్రీరాములు రాజు , భాస్కర్ నరసింహులు , షేక్ షాహిద్ పాల్గొన్నారు.

# ఏడాది తిరగక ముందే తండ్రి కొడుకులు మృతి

రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేటలో విషాద సంఘటన చోటు చేసుకుంది. రాజంపేట పట్టణ ప్రజలకు సుపరిచితులు ఆయిన ఖలీల్ గత ఏడాది డిసెంబర్ 28న మృతి చెందాడు. సరిగ్గా ఈరోజు ఖలీల్ కు ముస్లిం సంప్రదాయం ప్రకారం ఓ కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంది. ఆ కార్యక్రమం కు సంబంధించి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే ఇదే రోజు ఖలీల్ కుమారుడు జబివుల్లా (39) తిరుపతిలోని ఓ కార్పొరేట్ హాస్పిటల్ లో మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం. ఇదిలా ఉంటే మూడు రోజుల క్రితం మధ్యాహ్నం జబివుల్లా భోంచేసి పడుకున్నాక తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సాయంత్రం ఎంతసేపటికీ తన గది నుంచి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు గదిలోకి వెళ్లి చూడగా అప్పటికే జబీవుల్లా నోటినుంచి బురగ వస్తుండటాన్ని గుర్తించి స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా అక్కడి వైద్యులు వెంటనే తిరుపతికి తీసుకు వెళ్లాలని సూచించారు. జబివుల్లా తిరుపతిలోని ఓ కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇదిలా ఉంటే పట్టణ ప్రజలకు సుపరిచితులు అయిన ముగ్గురు ఈరోజు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం.



# డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో అతిథి భోజనం



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేటలోని డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు నేడు విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్వర్ణలత మేడం విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజియన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు, రిటైర్డ్ ఎంఈఓ నిర్మల విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు త్రిభుజం అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మీ ఇళ్లల్లో జరిగే శుభకార్యాలు లేదా మీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని కావున సమాజంలో ఉన్న సేవా తత్పరులు అందరు కూడా ఇటువంటి కార్యక్రమం చేయాలని పిల్లలు వృద్ధులేకి రావాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులే ధైర్యంగా సమస్యలను ఎదుర్కోగలిగిన శక్తి విద్యాబుద్ధులు ఎక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య ఉపాధ్యాయులు చంద్రారెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్య లు సత్వర పరిష్కారమే లక్ష్యం

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని మండలంలోని ప్రజలు సమస్యలు ఉన్నట్లయితే వినతి పత్రం రూపంలో తన దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ మోహన్ కృష్ణ తెలియజేశారు వచ్చిన అర్జీలు అన్నింటిని కూడా రిజిస్టర్ లో ఎంటర్ చేసి కచ్చితంగా పరిష్కార దశగా ప్రయత్నం చేస్తున్నామని క్రింది స్థాయి సిబ్బంది ఆలస్యం చేస్తే కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని ఆయన అన్నారు సమస్యలు వచ్చినవి కచ్చితంగా మండల స్థాయిలోనే పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నం చేయాలని చిట్వేలి మండలం నుంచి రెవెన్యూ జిల్లా స్థాయికి అర్జీలు పోకూడదని ఆ స్థాయిలో పనిచేయాలని ఆయన అన్నారు ప్రజా సమస్యల పరిష్కారంతో అవసరమైతే ఆఫీసు సమయానికి మించి కూడా పనిచేయవలసి వస్తుందని ఎక్కడా కూడా ప్రజలు ఇబ్బంది కలిగించకుండా సిబ్బంది నడుచుకోవాలని మీ దగ్గరికి వచ్చిన వారి తో దురుసుగా ప్రవర్తించకూడదని ఏదైనా సమస్యలు ఉంటే అధికారులు ప్రత్యక్షంగాతనతో మాట్లాడవచ్చు అని ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్ వీఆర్వోలు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు



# పీసీసీ చీఫ్ షర్మిలా పర్యటన విజయవంతం చేయండి

### పిసిసి జనరల్ సెక్రటరీ అల్లాబకష్

రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ : మంగళవారం పిసిసి చీఫ్ వై.యస్.షర్మిల రెడ్డి ఉమ్మడి కడప డిసిసికార్యాలయం లో జరిగే సమీక్ష సమావేశానికి హాజర వుతున్నారని, కడప, అన్నమయ్య జిల్లాల లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ సోమవారం పేర్కొన్నారు. అనంతరం ఉరుసు మహోత్సవాలు సందర్భంగా పెద్ద దర్గా సందర్శన ఆ తర్వాత ఇడుపులపాయ చేరు కుంటారు. రాత్రి అక్కడ బస చేసి మంగళవారం ఉదయం కడప చేరుకుని జిల్లా కలెక్టర్లకు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి తిరిగి విజయవాడ చేరుకుంటారు. పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని అల్లాబకష్ తెలిపారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బూర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.విద్యార్థి దశ నుండే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల సంజీవు, ఉపాధ్యాయులు గాయత్రి,రెడ్డెప్ప రెడ్డి,స్కూల్ చైర్మన్ జయచంద్రా రెడ్డి,యంగ్ ఇండియా సేవాఫౌండేషన్ సభ్యులు విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.



# తోపు మాయ...



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : తన ప్రభుత్వం లేనప్పుడు పిల్లిలా వ్యవహరించడం, తమ ప్రభుత్వం వచ్చినప్పుడు పులిలా ఫీలై ప్రభుత్వ భూములతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన స్మశానాలను, తోపు పోరంబోకులను, రక్షణ గోడలను కూడా ధ్వంసం చేస్తున్న కొంతమంది చేష్టలు చూస్తుంటే పుల్లంపేట ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చింది. పుల్లంపేట స్మశానం కు కేటాయించిన స్థలంలో ఇప్పటికే ఎంపీడీవో కార్యాలయం, రైతు భరోసా కార్యాలయం, డంపింగ్ యార్డ్ నిర్మించి ప్రస్తుతం ఎవరైనా చనిపోతే పూడ్చాలంటేనే వేరొక శవాన్ని వెలికి తీసి పూడ్చవలసిన పరిస్థితి. మరి ఇలాంటి సమయంలో స్మశానం పక్కనే ఉన్న తోపు పోరంబోకు స్థలాన్ని అయినా వినియోగించుకుని ప్రజలకు అందుబాటులోకి తేవాలని గత ప్రభుత్వం హయంలో స్మశానం రక్షణ కోసం గోడ నిర్మించారు.అయితే అధికారం ఉందని ధైర్యమో లేక పుల్లంపేట ప్రజలకు స్మశానం అవసరం లేదని అనుకున్నారో లేక రికార్డులలో ఎక్కించం ఇంక ఎవరు ఏమీ చేస్తారు లె అనుకున్నారో ఏమో గాని ప్రభుత్వ నిధులతో నిర్మించిన రక్షణ గోడను కూల్చేశారు.మరి ఇలా అరాచకానికి పాల్పడుతున్న వ్యక్తులకు నియోజక వర్గ నాయకుల అండదండలు ఉన్నాయని, అందుకే పుల్లంపేట మండలంలో ఇలా పేట్రేగిపోతున్నారని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి ప్రజల స్మశానాల రక్షణ గోడలతో సహా పెకిలిస్తున్న వారికి పెద్ద నాయకుల అండ ఉందో లేదో తెలియదు కానీ ప్రజల మనోభావాలతో ఆటలాడుకుంటే మాత్రం భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని, ఇందుకు ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు ప్రజల హెచ్చరిస్తున్నారు.

**తోపు వేరొకరిది ఎలా అయింది?**

రెవిన్యూ రికార్డులలో ఆర్ఎస్ఆర్ నందు తోపుగా ఉన్న స్థలం ప్రైవేట్ వ్యక్తుల పేరుతో ఎలా అస్సైన్ అయిందో అంతు పట్టని విషయంగా మారింది. ఎందుకంటే తోపు పోరంబోకు భూమి పట్టాగా మార్చి పంపిణీ చేయాలంటే సవాలక్ష నిబంధనలు ఉన్నాయి. ఇక్కడ అటువంటి నిబంధనలు ఏమీ లేవు. దీనికి తోడు అస్సైన్లో ఉన్న వ్యక్తి కి పట్టా ఇచ్చినట్టు ఆధారాలే లేవు. రికార్డులు అసలే లేవు. డికేటి రిజిస్టర్ లో పట్టా ఇచ్చిన దాఖలాలే లేవు. దీనికి తోడు స్మశానంతో సహా మిగిలిన నెంబర్లను సబ్ డివిజన్ చేశారు. ఇందులో ప్రభుత్వం ప్రహరీ నిర్మించిన 50 సెంట్లు స్థలాన్ని కూడా ప్రత్యేకంగా సబ్ డివిజన్ చేశారు. అంటే గతంలో ఇక్కడ తాహసిల్దారులుగా పని చేసిన వారిని ప్రసన్నం చేసుకొని స్మశానం పక్కనే ఉన్న తోపు పోరంబోకును అడ్డదారిలో కొట్టేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేసి, అస్సైన్ చేసుకున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. దీనికి తోడు అదే తోపు నెంబర్ కొన్ని సంవత్సరాల తర్వాత చుక్కల భూములుగా రికార్డు మారడం చూస్తుంటే మరి భూ ఆక్రమణదారులు ఎంతగా బరితెగించారో ఇచ్చే అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ ఆ స్థలం వారిదే అయితే ప్రహరీ గోడ నిర్మించేటప్పుడే అడ్డుకోవచ్చు లేదా కోర్టుకు వెళ్లొద్దు. అలా కాకుంటే ప్రభుత్వం మారిన తర్వాత అయినా తమది అనుకుంటున్న స్థలంపై చట్టపరంగా ముందుకు పోవచ్చు. అలా కాకుండా ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రహరీ గోడను పూర్తిగా నేలమట్టం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం చూస్తుంటే దీని వెనక పెద్దపెద్ద నాయకులు ఉన్న ట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇంతకీ ఇది కూల్చిన వారు ఎవరు అంటే మొదటిగా వేలెత్తి చూపేది తోపు పరంబోకు అస్సైన్ చేసుకున్న వ్యక్తిపైనే. మరి అతనే చేశాడా లేక అతని నుండి ఆ భూమిని తీసుకొని వేరొకరు చేశారో తెలియదు కానీ హిందూ స్మశాన వాటిక రక్షణ కూడా కూల్చిన వారిపై మాత్రం ప్రజలు గుర్రుగానే ఉన్నారు. మరి ఇలాంటి విధ్వంశాలకు పాల్పడే వారికి ఎవరైనా మద్దతు ఇస్తే మాత్రం వారు కూడా నేలమట్టం కావడం ఖాయం గా పరిస్థితి కనిపిస్తుంది. మరి అధికారులకు కుడా ఎవరు చేశారో ఇప్పటికే స్పష్టమైన అవగాహన వచ్చి ఉంటుంది. వెంటనే చర్యలు తీసుకునీ న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.మరి అధికార పార్టీ నాయకులారా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజల మనోభావాలను కాపాడేలా చర్యలు తీసుకోకపోతే మాత్రం భవిష్యత్తులో గుణపాఠం తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు.

# నూతన ధ్వజ స్థంభ ప్రారంభోత్సవంలో ముక్కా వరలక్ష్మి


**భూపుద్దేశ్వరుడు స్వామి వారిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి**



పుల్లంపేట, మేజర్ న్యూస్ : పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయతీ పుల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించబడిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయం నందు ధ్వజ స్టంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు మరియు గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు ముక్కా వరలక్ష్మి ని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది,

# పశువులకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయాలి


**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలోని పశువులకు వందశాతం బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ సమావేశ హాల్ నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశువులలో బ్రూసెల్లోసిస్ వ్యాధిని నిర్మూలించి ఆర్థిక ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. బ్రూసెల్లోసిస్ వ్యాధికి చికిత్స లేదు నివారణకు టీకాలు ఒకటే మార్గం అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా నందలి అన్ని పశు వైద్యశాలల్లో లేదా పశుపోషకుని ఇంటి వద్దనే సంవత్సరానికి మూడు విడతలుగా ఉచితంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధిక టీకాలు వేయాలని సూచించారు. 4-8 నెలల వయసు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. వ్యాధి లక్షణాలు వ్యాధి వ్యాప్తి పై పాడి రైతులకు, పశు యజమానులకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఎస్డీసీ రామసుబ్బయ్య, ఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐఓటి,ఏఐలతో పరిశ్రమల్లో విప్లవాత్మక మార్పులు

**మిట్స్ కళాశాల విద్యార్థులకు వర్క్ షాప్**



కురబలకోట,మేజర్న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సోమవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు (ఎంపవరింగ్ రియల్ టైం సొల్యూషన్ త్రూ ఐఓటి,ఏఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్) అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా ఏ.ప్రియదర్శిని,టీం లీడ్,సి.ఐ.సి ప్రైవేట్ లిమిటెడ్,చెన్నై హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మన టెక్నాలజీలో ఐఓటి,ఏఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో పరిశోధనలు మరియు ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయన్నారు.స్మార్ట్ సిటీలు,హెల్త్కేర్ మరియు ఇండస్ట్రియల్ ఆటోమేషన్తో సహా వివిధ డొమైన్లలో వినూత్న మరియు నిజ-సమయ పరిష్కారాలను అందించడానికి ఈ సాంకేతికతలు ఎలా ఏకీకృతమవుతాయనే దానిపై సమగ్ర అవగాహనను అందించారు.విద్యార్థులు తాజా పరిశ్రమ పోకడలు మరియు అవకాశాలపై అవగాహన పెచుకోవాలని,ముఖ్యంగా విలువైన సమాచారాన్ని ఎలా పొందాలనే విషయాన్నీ మరియు భవిష్యత్తు కెరీర్ మార్గాలను వివరించారు.ఐఓటీ,ఏఐ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ల ఏకీకరణ పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తోందని,ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక దృశ్యంలో విద్యార్థులు ముందుకు సాగడం చాలా కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుధాకర్ మరియు కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 28 మందికి ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు

**- లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి**

మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ : మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో 28 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.మదనపల్లి లయన్స్ క్లబ్ ఉద్దేశం అంధత్వ నివారణ మాత్రమేనన్నారు. ఇందులో భాగంగా నిత్యం కంటి పరీక్ష శిబిరాలు,క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దృష్టి లోపాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించి కంటి వెలుగులు అందించడం కోసమే ఈ ప్రయత్నమని పేర్కొన్నారు.అనంతరం గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా ఉచిత కంటి శిబిరాలు,ఆపరేషన్లు కొనసాగుతూనే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,సభ్యులు పాల్గొన్నారు.

# సున్నపురాళ్లపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**బత్యాల ఆదేశాలమేరకు ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేసిన టీడీపీ శ్రేణులు**



రాజంపేట రూరల్, మేజర్న్యూస్ : రాజంపేట మండలం సున్నపురాళ్లపల్లి గ్రామంలో సోమవారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిడిపి శ్రేణులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించ సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, తెలుగుయువత పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.కె కరీమ్, అసెంబ్లీ కోఆర్డినేటర్ మల్లెం నరేష్ రాయల్, ప్రసాద్, రెడ్డి బాషా, పీరు సాహెబ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార క్షేత్రంలో,శ్రీ గోదాదేవి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోటి దీపోత్సవం...!




బద్వేల్, మేజర్‌న్యూస్: శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మరియు శ్రీ గోదాదేవి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని మూడవ సోమవారం ఓంకార క్షేత్రం సంఘ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కోటి దీపోత్సవం సందర్భంగా ఓంకార క్షేత్రం నిర్వహణ సభ్యులు దీపోత్సవ కార్యక్రమానికి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శివ పార్వతీదేవికళ్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా నిర్వాహకులు స్వామి వారి కళ్యాణం తో పాటు కోటీదీపోత్సవాన్ని నూతనంగా ఏర్పాటు అయినా ఓంకార క్షేత్రం సభ్యుల ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా స్వామి వారి కళ్యాణం కోటి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు మహిళలు స్వామివారి కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ అనంతరం కోటి దీపాలు వెలిగించి వారి కోరికలు నెరవేర్చాలని భక్తిశ్రద్ధలతో లతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కోటి దీపోత్సవం పట్టణంలో మొట్టమొదటి సారిగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు వినియోగించారు.

**మహాలక్ష్మి గోదాదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష దీపోత్సవం..!**

పట్టణంలోని సిద్ధపటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు దేవాలయంలో దీపోత్సవం మరియు సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష దీపాలు సహస్ర దీపాలను ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన వెలిగించి అనంతరంస్వామివారి స్వామివారిని దర్శించుకుని పురోహితుల ఆశీర్వచనం భక్తుల కు తీర్థ ప్రసాదాలు కార్యక్రమం అనంతరం కార్య క్రమంలో పాల్గొన్న పాల్గొన్న భక్తులకు కమిటీ నిర్వాహకులు అల్పాహార విందు ఏర్పాటు చేసి పంపిణీ ఈ కార్యక్రమాన్ని తొలగించేందుకు చుట్టుపక్కల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు**



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమా వేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తో పాటు డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులు..జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తు లను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించా లన్నారు ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రంధాలయ అవశ్యకతను గురించి వ్యాసరచన పోటీలు



చాపాడు, మేజర్‌న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజైన సోమవారం స్థానిక ఉర్దూ హైస్కూల్ నందు 6 వతరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయ అవస్యకతను గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉర్దూ హై స్కూల్ హెడ్మాస్టర్ ఫైరోజ్ అహ్మద్, ఉర్దూ హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు 72 మంది విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ అధికారి జె శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖా గ్రంథాలయం నందు సోమవారం మైదుకూరు హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ పిల్లలకు ఎస్సే రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఇందులో 45 మంది పిల్లలు పాల్గొన్నారు అని గ్రంథాలయ అధికారి శ్రీనివాస రావు తెలియజేశారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మార్వో



అట్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు భూ సమస్యలపై అర్జీలను తాహసిల్దారుకు అందజేశారు ఈ సందర్భంగా తహసీల్దారు సుబ్బలక్షుమ్మ మాట్లాడుతూ అట్లూరు మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిం చేలా చూస్తానన్నారు ప్రజలు ఇస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, ఏవో రామకృష్ణయ్య, డిప్యూటీ తాహసీల్దారు శిరీష, ఆర్ ఐ వెంకటరమణ, వీఆర్వోలు నాని, దొరబాబు, దస్తగిరి, సుబ్బన్న, వెంకట సుబ్బమ్మ, జూనియర్ అసిస్టెంట్ వేణు, బండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశం



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం శ్రీ శక్తి భవనం నందు సోమవారం ఉదయం వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశాన్ని డిఆర్డిఏ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 605 స్వయం సహాయక సంఘాలు 6,124 మంది డ్వాక్రా మహిళల యొక్క ఆదాయ వనరుల వివరాల సర్వే ని పక్కాగా నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు. డ్వాక్రా మహిళలు జీవనోపాధి ద్వారా పొందుతున్న ఆదాయం వనరులను మరియు వారి కుటుంబ సభ్యులు ఆదాయ వనరులను సంక్షిప్త పరచాలని తెలియజేశారు. భవిష్యత్ లో మహిళలు జీవనోపాదులు మెరుగుదలకు, శిక్షణలకు ఋణ వసతి కల్పనకు ఆదాయం వనరుల సర్వే ఉపయోగిస్తారని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న వస్తుఉత్పత్తులను ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ మార్కెటింగ్ ద్వారా అమ్మకాలను ప్రోత్సహించాలని సూచించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ అర్హత కలిగిన ప్రతి స్వయం సహాయక సంఘానికి 20 లక్షల రూపాయల వరకు రుణ వసతి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. డ్వాక్రా మహిళలు పరిశ్రమకు వ్యక్తులుగా ఎదగడానికి కావలసినటువంటి రుణ సదుపాయ నిధులను డ్వాక్రా పొదుపు నిధి,బ్యాంకుల నారీ శక్తి లోన్స్ శ్రీనిధి సామాజిక పెట్టుబడి నిధుల నుండి అందజేసే ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి ,జైపాల్, హరికృష్ణ నాగేశ్వరి, గంగరాజు మండల సమాఖ్య అకౌంటెంట్ చెన్నారెడ్డి ,పవన్ తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



చెన్నూరు, మేజర్ న్యూస్: కార్తీకమాసం 3వ సోమవారం పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. వేకువ జాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేక ప్రియుడైన బోలా శంకరుడికి ప్రత్యేకమైన పూజలు,అభిషేకాలు చేశారు. చెన్నూరు మల్లేశ్వర స్వామి, శివాలపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి,బలసింగాయాపల్లి గ్రామం పరిధిలోని కొండపై వెలసిన సిద్ధలింగేశ్వర స్వామి,రామనపల్లిలోని మల్లికార్జున స్వామి శివాలయం,ఉప్పరపల్లిలోని నాగేశ్వర స్వామి ఆలయాలలో స్వామివారి దర్శనానికి ఉదయాన్నే భక్తులు పోటెత్తారు. శివాలయాలలో భక్తులు పెద్దఎత్తున చేరుకొని పరమేశ్వరుడుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని శివాలయాల వద్ద పలువురు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# డిసెంబర్ 15 చలో కడప


## పులివెందుల మార్కెట్ మసీదులో జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హింద్



పులివెందుల, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ సమానత్వం కోసం దేశసమగ్రత కోసం జాతియ ఐక్యత కోసం ధార్మిక సభ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తీ మాసూం సాహెబ్ సంస్థ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ మరియు పులివెందుల సంస్థ అధ్యక్షులు మౌలానా అబ్దుల్లా ఆధ్వర్యంలో జరిగింది.. ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తీ మాసూం సాహెబ్ మాట్లాడుతూ భిన్న సాంస్కృతులకు విభిన్న సాంప్రదాయాలకు అనేక భాషలకు రీతులకు భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం.. ఇది నా దేశపు ఔన్నత్యం. ఈ ఔన్నత్యానికి దర్పణంగా రాజ్యాంగం రూపు దిద్దుకుంది. మన రాజ్యాంగం సెక్యులర్ విలువలతో పాటు అన్ని మతాల వారికి తమ తమ మతాలను అనుసరించే స్వేచ్ఛను ప్రసాదిస్తూ సమాజానికి వర్గంతో వేరు కాకుండా అభివృద్ధి చెందే విధంగా మద్దతునిస్తుంది.అయితే నేడు రాజ్యాంగ విలువలు అడుగంటి పోతున్నాయి.ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజ్యాంగానికి లోబడి పాలన సాగిస్తే దేశంలో సమైక్యత సంక్షేమాలు సహకారమవుతాయి.. ఒకవేళ రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే అందుకు అన్ని వర్గాలూ ప్రభావితమవుతాయి ఉద్యోగ, వ్యాపార,శ్రామిక వర్గాలతో పాటు ధార్మిక,అధార్మిక వర్గాలు కూడా అతలాకుతులం అవుతాయి. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగించిన ప్రతి సందర్భంలో సుప్రీం కోర్ట్ ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. ఇప్పుడు కూడా వేస్తూనే ఉంది. నిన్నటి బిల్కిష్ భాను కేసు నేటి బుల్డోజర్ సంస్కృతి ఇలాంటి అనేక సందర్భాల్లో ప్రభుత్వాల తీరును సుప్రీంకోర్టు ఆక్షేపించింది.ఈ కాలానుగుణంగా దేశ భవిష్యత్తు దేశ అభివృద్ధి కోసం జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హింద్ భాధ్యత వహిస్తుంది. అందుకు దేశభక్తులు దేశపౌరులు ప్రధానంగా ముస్లిం సమాజం ప్రతి ఒక్కరూ తమ తమ వంతు కృషితో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. సంస్థ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ సంస్థ 1919 లో స్థాపించబడింది.. రాజ్యాంగ నిర్మాణంలో అన్ని వర్గాలతో పాటు ఈ సంస్థ కూడా భాగస్వామ్యం కృషి అవన్య సామాస్నమైంది. స్వాతంత్ర సమరయోధులైన ఈ సంస్థ నాయకులు రాజ్యాంగ నిర్మా ణానికి చేసిన కృషి అసాధారణమైనది. నేడు సుప్రీం కోర్ట్ కూడా ప్రభుత్వాల తీరును ఆక్షేపిస్తున్న తరుణంలో రాజ్యాంగాన్ని దేశంలో అన్ని వర్గాల సౌభ్రాతృత్వాన్ని కాపాడటం జమ్ఇయ్యత్-ఉలమా-ఎ-హింద్ తన బాధ్యతగా భావిస్తుంది. ఈ తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కడప మున్సిపల్ స్టేడియంలో డిసెంబర్ 15వ తేదీన సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు బహిరంగ సభ నిర్వహించాలని అందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది జనసమూహం హాజరుకావాలని అందుకు ముస్లింసమాజం అంతర్గత వర్గభావాలను పక్కనపెట్టి. మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటై ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లాహ్,బాబాఫకృదీన్,రఫీ,సర్వర్ వలి, గఫూర్,ముఫ్తీ కలిముల్లాహ్ మౌలానా అబ్దురెహమాన్, మౌలానా అబ్దురహీమ్, హాఫీజ్ ఇస్మాయిల్, పలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు...

## చిత్రావతి చిత్రలేఖన పోటీలలో పాల్గొనండి

జిల్లా బాలోత్సవ కమిటీ నాయకులు



పులివెందుల మేజర్‌న్యూస్ : 2024 నవంబర్ 24న ఆదివారం ఉదయం 10గంటలనుండి 12గంటల వరకు చిత్రావతి చిత్రలేఖన పోటీ ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు గుర్రాల గోపాల్, కార్యదర్శి బి.లక్ష్మి రాజా పులివెందులలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు ప్రక టనలో తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సుజ నాత్మకతను వెలికితీయటానికి అలాగే వారికి ఇతర కళ ల పట్ల ఆసక్తి పెం పొందించడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ చిత్రావతి చిత్ర లేఖన పోటీలలో పులివెందుల నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన వచ్చునని తెలిపారు.లి6,7తరగతుల విద్యార్థులు ఒక విభాగం అంశం :మా కుటుంబం,బొమ్మ గీయటం ఈ భాగంలో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వబడును.అలాగే మరో ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వబడును. 8,9 మరియు 10 తరగతులు ఒక విభాగం.అంశం : పర్యావరణ పరిరక్షణ,బొమ్మ గీయటం ఈ విభాగంలో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వబడును.అలాగే ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వబడును.పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడును.-బహుమతుల ప్రధానం అదేరోజు ఇవ్వబడును. నిర్వహించు ప్రదేశము గవర్నమెంట్ హైస్కూల్ (మెయిన్) అహోబిలాపురం గాంధీ సర్కిల్ పులివెందుల పట్టణం లో అని తెలిపారు. పేర్లు నమోదు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :కృష్ణారెడ్డి-9573506118, శ్రీనివాసులు-9491367752, వెంకటేశ్వర్ రెడ్డి-7675063933 కోరారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, గఫూర్ పాల్గొన్నారు.

## కన్నుల కనువిందుగా అయ్యప్ప మండల పూజ



పులివెందుల రూరల్ మేజర్ : పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారిపల్లి లో అయ్యప్పస్వామి మండల పూజ కార్యక్రమాలు గురుస్వామి వెంకటరామిరెడ్డి మరియు అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో కన్నుల కలివిందుగా అయ్యప్ప మండల పూజ ఘనంగా నిర్వహించారు వాటిలో భాగంగా ముందుగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం సహస్రనా మార్చన భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా అయ్యప్ప నామస్మరణతో మారుమోగాయి వాటిలో భాగంగా అయ్యప్ప స్వామి లడ్డు వేలం పాటలో యలం రెడ్డి నాగేందర్ రెడ్డి దక్కించుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశార ఈ కార్యక్రమంలో ఆంబకపల్లి శీను స్వామి, దానప్రభువు శ్రావన్ కుమార్, గ్రామస్తులు భక్తులు అయ్యప్పలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి నాలుగు రోజులు ఆధార్ నమోదు

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్, నేటి నుండి ఈనెల 22వ తేదీ వరకు ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల వరకు ఆధార్ కార్డు అప్డేట్ చేయుట కొరకు,ఆధార్ కార్డు చిరునామా ఫోటో మార్పు చేయుట, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ చేయుట మరియు వేలిముద్రలు అప్డేట్ చేస్తారని, కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సాగుభూమి, మూడు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల సాగు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల ఏడు సచివాలయాల్లో 318 దరఖాస్తులతో పాటు వినతి పత్రాలు సమర్పించారు. గత ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో ప్రతి ఒక్క రికి మూడు ఎకరాల సాగు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన వారికి పంపిణీ చేసి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని వారు అన్నారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని, కంకర ఇటుక ఇనుము పేదలకు కొనే విధంగా అందుబాటులో ఉండాలని వారు తెలిపారు. ఇచ్చిన హామీల ను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ,బికేఎంయు సిపిఐ నాయకులు చెన్నయ్య, షాహిదా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, పేరయ్య, మహమ్మద్ రఫీ, ఓబులసు,, బెల్లం భాష, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల వయోపరిమితి 60 నుండి 62 వరకు పెంచాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగుల వయో యో పరిమితిని నుండి 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల వరకు పెంచాలని సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు గంగి పోగు వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలే కర్లతో మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల అభివృద్ధిలో చురుకుగా పాల్గొంటూ అందిస్తున్న సీసీలను, ఉద్యోగులను ఆయన అభినందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని 60 నుండి 62 వరకు వ యోపరిమితిని పెంచాలని సందర్భంగా తెలియజేశారు. అలాగే ఉద్యోగస్తులకు డిఎతో కూడిన పే స్కేల్ కూడా అమలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను కూడా దృష్టిలో ఉంచుకొని సెర్ప్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయా లని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, నియోజకవర్గం సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనాధలకు అండగా నిలుస్తాం



కాశినాయన, మేజర్‌న్యూస్: ఎటువంటి ఆదరణ లేని అనాధలకు అండగా నిలుస్తామని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారము మండలంలోని జ్యోతి క్షేత్రంలో మలమూత్రాలు ఒంటి మీదనే విసర్జిస్తూ దీనస్థితిలో ఉన్న ఒక అనాధ వృద్ధురాలిని రామకృష్ణారెడ్డి గమనించి ఆమెకు అన్ని సపర్యలు చేసి సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. నిరాశ్రయులకు, వృద్దులకు, వికలాంగులకు ఉచితంగానే ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తామని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎక్కడ అభాగ్యులు ఉన్న తమకు 8897292237 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం గణం ఆచరణలో శూన్యం

## చిట్వేలి మండలంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాల పనితీరుపై తీవ్ర విమర్శలు

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం లో అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నాయి పర్యవేక్షించవలసిన అధికారులు ఎస్డబ్ల్యూపిసి కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారా లేదా చిట్వేలి మండలం లో ఉన్న కేంద్రాలు పనిచేయడం లేదని నూటికి నూరు శాతం కేంద్రాల నిర్వహణ విఫలమైందని ఈ విషయంపై వెంటనే జిల్లా స్థాయి ఉన్నత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఆశయం చాలా గొప్పది అయినప్పటికీ కూడా ఆచరణలో మాత్రం చిట్వేలి మండలంలో శూన్యంగా కనబడుతుంది ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను ఏర్పాటుచేసి పట్టణాలలో గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇచ్చి తిరిగి ఆ చెత్తను ఎరువుగా మార్చి రైతులకు అందజేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేశారు ఇలాంటి ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ కూడా చిట్వేలి మండలంలో ఎక్కడ కూడా ఒక్కటి కూడా పనిచేసిన దాఖలు లేవు ప్రభుత్వం యొక్క ఆశయం గొప్పదే అయినప్పటికీ దాన్ని ఆచరించవలసిన అధికారులు ఆచరించకపోవడం వల్ల ప్రభుత్వ ఆశయాలు నీరుగారి పోతున్నాయి లోపం ఎక్కడ ఉందో తెలియదు కానీ ప్రభుత్వం నుంచి నిధులు లేక అలా జరిగిందా లేక అధికారుల అలసత్వం కారణము తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు కొన్ని గ్రామాలలో అయితే ఊరు బయట ఉండడం వలన మందు బాబులకు ఇవి అడ్డాలుగా మారాయి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు చెత్త సేకరణ కేంద్రాలు పర్యవేక్షించవలసిన అవసరం లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రజలు లోకి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతూ ఉంటే చిట్వేలి మండలంలో ఎస్ డబ్ల్యు పి సి లు పనిచేయడం లేదు ప్రభుత్వ



ఆలోచన బాగానే ఉన్నప్పటికీ వాటి సేకరణ కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ కూడా ఇంకా కొన్ని పంచాయితీలలో ప్రజలకు పూర్తిగా పంపిణీ జరగలేదు అని విమర్శలు ఉన్నాయి గ్రామాలలో పరిశుభ్రతను పాటించడానికి బ్రాండ్ అంబాసిడర్ ను కూడా నియమించుకోవడం జరిగింది బ్రాండ్ అంబాసిడర్లకు పరిస్థితి ఏంటి వారు కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తున్నారా అనే దాని పైన కూడా విమర్శలు ఉన్నాయి ప్రభుత్వం నుండి వారికి జీతభత్యాలు అందడం లేదని విశ్వసనీయ సమాచారము అందుకు వారు కొన్ని పంచాయతీల్లో కార్యక్రమాలు కూడా దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది ఏది ఏమైనప్పటికీ ఎస్ డబ్ల్యు పి సి ల పనితీరుపై ఉన్నతాధికారుల తక్షణమే దృష్టి ఉంచి వాటిని సజావుగా జరిగేటట్లు చూస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను కచ్చితంగా వాడుకలోనికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని వాడుకులోనికి తీసుకు వస్తామని తెలియజేశారు

# మంత్రిని కలిసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మనోహర్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో అన్నమయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బండకింద మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి తన కార్యాలయం లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో నలుమూలల నుండి వచ్చిన పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో భాగంగానే అన్నమయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బండకింద మనోహర్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కతో కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అన్నమయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాలో అభివృద్ధి పనుల విషయంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా తన వంతు కృషి చేస్తానని మంత్రికి హామీ ఇచ్చారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




కలికిరి మేజర్‌న్యూస్ : ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి మదనపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రెడ్డివారి యోగేష్ రెడ్డి తెలిపారు. సోమవారం కలికిరి గ్రామం శ్రీ ఎల్లమ్మ దేవస్థానం దగ్గర రెడ్డి వారి ప్రతాప్ రెడ్డి కుమారుడు రెడ్డి వారి యోగేష్ రెడ్డి ప్రోత్సాహంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి మదనపల్లి బెంగళూరు రోడ్డు చిప్పిలి వారి ఆధ్వర్యంలో ఐ క్యాంప్ నిర్వహించిన ఈ క్యాంపులో కంటికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటికి తగిన చికిత్స అందజేయడం జరిగింది. ఇందులో కలికిరి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటికి సంబంధించిన సమస్యలను చూపించుకొని వాటికి కావాల్సిన అద్దాలు, తీసుకోవడం జరిగింది అలాగే ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించి సౌలభ్యం కూడా కలగజేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి ఈవో అశోక్ మాట్లాడుతూ కన్ను అనేది మన అవయవాలలో ముఖ్యమైన అవయమని వాటిని ఎప్పుడు కాపాడుకుంటూ ఉండాలి అని కంటిఏదైనా సమస్యలు వస్తే తక్షణమే చూపించుకోవాలని ఇలాంటి క్యాంపు నిర్వహించడం చాలా అదృష్టం అని భావించారు. ఈ కార్యక్రమంలో కలికిరి ఈవో అశోక, రెడ్డివారి యోగేష్ రెడ్డి , అడ్మిన్. కోటయ్య, మండల కోఆర్డినేటర్ కొమ్మ వెంకటేష్, సేవా సంకల్ప చారిటబుల్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్, పి మహేష్, జి గోపి, జి సుబ్రహ్మణ్యం, జి శ్రావణి, సి , వెంకట చెన్నకేశవులు, జి ముని కుమారి, సి రవికుమార్ మరియు పంచాయతీ సిబ్బంది కలికిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవానికి ఆహ్వానం

రైల్వే కోడూరు, (రూరల్) మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అథారిటీ చేర్మన్ ముక్కా రూపానందరెడ్డికి, రాజంపేటలో జిల్లాస్థాయి ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి పుల్లంపేట అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి శాలువాతో కప్పి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లు సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ ముక్కా రూపానంద రెడ్డి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా మనస్ఫూర్తిగా అందిస్తానని, ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరవుతానని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుణశేఖర్, పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షుడు ఖాదర్ భాష, సెక్రటరీ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సీజన్లో బోరుబావుల కింద వేరుశనగ పంటను సాగు చేసుకుని రైతులకు సబ్సిడీతో కె -6 రకం విత్తన కాయలు అందజేస్తున్నట్లు టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ కాయల పంపిణీని ప్రారంభించారు. కె-6రకం క్వింటా ధర రూ. 9600 అని రైతు సబ్సిడీ రూ. 3840లు పోనూ రైతు రూ. 5760 చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల వేరుశనక్కాయలు అందించడం జరుగుతుందని, రైతు సేవ కేంద్రాల ద్వారా విత్తన వేరుశనగ కాయలు కావలసిన రైతులు పొందవచ్చు అని తెలియజేశారు. వాటితో పాటు యూరియా 45 కిలోలు బస్తా 270 రూపాయలు, డి ఏ పి కూడా సబ్సిడీతో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లీలావతి, జిల్లా కార్యదర్శి



ఎర్రగుడి సురేష్, మాజీ వైస్ చైర్మన్ కె.వి రమణ, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, తోపాటు గ్రామ కమిటీ అధ్యక్షులు నారా యణ, శ్రీనివాసులు, రెడ్డప్ప, అంజి, సుబ్బరాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

# వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభాకరకు ఘనసన్మానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బోయ,వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరుగా చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్ ఇటీవల నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం మదనపల్లెలో వాల్మీకి,బీసీ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మండెం ప్రభాకర్ మాట్లాడుతూ వాల్మీకి,బోయల సంక్షేమానికి తన వంతు సిద్ధి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం వాల్మీకి సంఘాల నాయకులు మాట్లాడుతూ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరుగా మదనపల్లె మండలానికి చెందిన ప్రభాకరను నియమించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వాల్మీకుల శ్రేయస్సు కోసం ప్రభాకర్ కృషి చేస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన కూటమి నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ములకలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని రామాపురంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం కావడం.. తృతీయకార్తీక మాస సోమవారం పురస్కరించుకొని ఆలయంలో నోముల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వరుణ్ తెలిపారు. పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అగ్నిమాపక అధికారులు, బేగం కేశవ మరియు రాకేష్ మహాలింగానికి రుద్రాభిషేకం ఘటించారు. ఆలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్ తన కుమారుడు తేజ భక్తులకు సౌకర్యాలు కల్పనతో పాటు స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాల కోసం పంపిణీ చేసే కార్యక్రమాన్ని కొనసాగించారు.



# ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గౌరీ దేవిపూజ..!





బద్వేల్, మేజర్‌న్యూస్ : కార్తీక మాసం పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. కార్తీక మాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో నీ మూడవ సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో స్వతహాగా పసుపుకొమ్ములు దంచగా వచ్చిన పసుపు మిశ్రమముతో పుణ్య నదులకు చెందిన పవిత్ర గంగా జలాలతో కలిపి పసుపు ముద్దతో శ్రీ గౌరీదేవి గంగమ్మ తల్లి రెండు దేవత మూర్తులు విగ్రహాలను తయారు చేసిన అనంతరం పలురకాల రంగులతో ముగ్గులువేసిన అనంతరం వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి 108 దివ్య జ్యోతులను శివలింగం ఆకారంలో వెలిగించిన అనంతరం గౌరీదేవినీ గంగమ్మ తల్లి పసుపుతో తయారు చేసిన ప్రతిమను ప్రతిష్ఠించిన అనంతరం ఆర్యవైశ్య మహిళలు తమ సౌభాగ్యం పసుపు కుంకుమలతో కలకాలం సంతోషంగా ఉండాలని అమ్మవాళ్లకి పసుపు కుంకుమలతో వివిధ రకాల పుష్పాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కాయా కర్పూరం సమర్పించారు.. అనంతరం ఆలయ పురోహితుల వేద మంత్రాలు నడుమ పూజలో నిర్వహించి పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమ గాజులను పంపిణీ చేసి ఆశీర్వదించారు. అనంతరం పసుపుతో తయారుచేసిన గౌరీదేవి గంగాదేవి అమ్మవార్లని మంగళ వాయిద్యాలు నడుమ అమ్మ వారి నామస్మరణలో ర్యాలీగా బయలుదేరి అమ్మవారిని నీరు పారే నదిలో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. అనంతరం అమ్మవారి నిమజ్జనం చేసిన నదిలో ఆర్యవైశ్య మహిళలు స్నానంమా చరించి సమీపంలో దేవస్థా దేవస్థానంలో నీ శివ లింగాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత గౌరవాధ్యక్షురాలు కొండపల్లి దేవి, కార్యదర్శి గంగిశెట్టిధనమ్మ ట్రెజరర్ వందవాసి ధన లక్ష్మి మహిళామండలి సభ్యులు చలపాటి కృష్ణవేణి,పేర్ల కళ్యాణి తులసి వసుంధర పబ్బతి శ్రీదేవి వల్లం కొండు శారద. నిచ్చెన మెట్ల రాధ చిప్పగిరి కిట్టాలక్కతదితర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో నేడు స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో 74రోజులకు గాను స్వామి వారి 7 శాశ్వత హుండీలు లెక్కించగా రూ.18,77,687 నగదు,అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.27,771 నగదు,బంగారు, వెండి వస్తువులు భక్తులు సమర్పించారన్నారు.అధికారులు,దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ సీ. శివయ్య,ఆలయ ప్రధాన, అర్చకులు కేసరి స్వామీ,ఆలయ పాలకమండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ,సభ్యులు బ్రహ్మానంద రెడ్డి,చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, సిబ్బంది,ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మారేళ్లమడక వీఆర్వో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించండి

## సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టోరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్వో మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య, ఆర్డీవో శ్రీనివాస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలి. అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎప్పుడు వచ్చాయి, ఫీల్డ్ కు వెళ్ళారా, విచారణ చేశారా, నోటీసులు ఏమైనా ఇచ్చారా, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న అంశాలలో అధికారులతో కలెక్టరు సమీక్షించారు. సమస్య వచ్చిన మరుసటి రోజు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలి. అర్జీదారులతో కలిసి ఫోటో దిగాలి. ఏదైనా నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉంటే నోటీసు ఇచ్చి గడువు తర్వాత ఆ సమస్య తమ పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలి. ఒకవేళ పై స్థాయికి వెళ్లాల్సి ఉంటే ఆ విషయాన్ని అర్జీదారుకు స్పష్టంగా వివరించి తగిన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టరు సూచించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు వెళ్లకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండల తాసిల్దారులు, డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో మూడు రోజుల్లోపు పరిష్కరించాల్సిన దరఖాస్తులు ఉన్నాయని ఇందుకు గల కారణాలను ఆయా మండల తాసిల్దార్ లను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. జిల్లా అధికారులందరూ కూడా వారి శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన "గన్నేపాటి మల్లేష్"



చెన్నూరు, మేజర్‌న్యూస్ : విజయవాడలోని తాడేపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గన్నేపాటి మల్లేష్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉండవల్లి శ్రీదేవికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని ఎన్నో ఏండ్ల నుండి పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించడం సంతోషాకరమని నాకు ఇచ్చిన ఈ అవకాశం ద్వారా పార్టీకి,జాతికి మరింత సేవ చేసే అవకాశాన్ని కల్పించారన్నారు.పార్టీలో కష్టపడే వారికీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని నిరూపితం అయిందన్నారు.నన్ను నమ్మి ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల నా పై మరింత బాధ్యత పెరిగిందన్నారు.మాదిగల అభివృద్ధికి పాటుపడతానన్నారు.చంద్రబాబు మాదిగల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చేసి మాదిగలకు మేలు చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ఉపాధ్యక్షులు,టీడీపీ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనాయకులు లోకేష్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అలాగే నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

## – వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజలలో మమేకమవుతూ, తాము వారికి అండగా ఉంటామని, ఎలాంటి ఒత్తిడిలకు భయపడవద్దని వైసిపి అభిమానులకు,కార్యకర్తలకు వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ నిత్యం భరోసా కల్పిస్తు న్నారు. ఇందులో భాగంగా సోమవారం జగన్ కాలనీలో వైసిపి నాయకులు రఫీ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం నోముల పండుగను పురస్కరించుకొని చిప్పిలి మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు సదరు కార్తీక సోమవారం నోముల పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్దానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికి,శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు,కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలను చేరువ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయడానికి తామంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు.నియోజకవర్గంలో ఏకార్యకర్త అధైర్యపడవద్దని,ప్రతి కార్యకర్తకు తాము అండగా వుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,జెసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని పక్కా గృహాలు కావలసిన హర్హులైన లబ్ధిదారులు పీఎం ఏవై పక్క గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ ప్రసాద్ కేఎన్ఎమ్ ప్రసాద్ తెలిపారు స్థానిక హౌసింగ్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులు పీఎం ఏవై పక్కా గృహాలకు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# ప్రజల దాహార్తి తీర్చే వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేయాలి : సిపిఎం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలో పాత బస్టాండ్ లో ఉన్న మున్సిపల్ మస్టర్ వద్ద ఉన్న ఫిల్టర్ వాటర్ శుద్ధి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి ఏసుదాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 03/06/2017 తేదీన ఎస్ ఎఫ్ సి నిధులతో అప్పటి మున్సిపల్ అధికారులు ప్రజల దాహార్తి తీర్చడానికి పాత బస్టాండ్ లో ఫిల్టర్ వాటర్ సదుపాయాలు కల్పించారు. అయితే ఇక్కడ గతంలో ఫిల్టర్ వాటర్ శుద్ధి చేయడానికి మున్సిపల్ కార్యాలయం నుంచి ఒక వ్యక్తి నియమించి వాటర్ ప్లాంట్ ను శుద్ధి చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఈ వాటర్ ప్లాంట్ ను శుద్ధి చేయక 2,3 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఈ నీటిని చాలామంది ప్రజలు బస్సు ఎక్కేవారు వ్యాపారస్తులు ఆటో వర్కర్స్ తోపుడు బండ్లు నిత్యం చాలామంది వాటర్ బాటిల్ , గ్లాస్ లో ఈ ఫిల్టర్ వాటర్ సదుపాయాన్ని ఉపయోగిస్తూ వస్తున్నారు. అంతేకాక వేసవికాలంలో ప్రజలకు ప్రయాణికులకు అందరికీ ఇక్కడ ఫిల్టర్ వాటర్ ను చల్లని నీటితో దాహం తీర్చుకునేవారు. అయితే ఈ మధ్యకాలంలో ఎక్కువగా దుర్వాసన రావడం అలాగే ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను శుద్ధి చేయకపోవడం ఆ నీటిని తాగలేక ప్రజలు వ్యాపారస్తులు తోపుడుబండ్లు కూలీలు ఆ నీటిని తాగలేక పోతున్నారు. అలాగే పక్కనే ఉన్న సులబ్ కాంప్లెక్స్ వారు అక్కడ నీటికి వసతి లేకపోతే ఈ నీటిని వారు వాడుకొవడం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కావున మున్సిపల్ అధికారులు వెంటనే చొరవ చూపి ఆ ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను శుద్ధిచేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై అబ్రహం , ప్రభాకర్ నాగరాజు, వెంకటేష్ నాయక్, పాల్గొన్నారు.

# నవజాత శిశువుల ఎదుగుదలపై అవగాహన

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :జిల్లా బాల భవిత కేంద్రం నందు వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా తక్కువ బరువు గల నవజాత శిశువు(ఎల్ బిడబ్ల్యూ)నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు (ఆర్.ఓ.పి) రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ మరియు ఇతర ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆర్.బి.ఎస్.కే, పుష్పగిరి ఐ హాస్పిటల్ కడప వారు సంయుక్తంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ హెచ్.ఓ.డి పీడియాట్రిక్ రిమ్స్, కడప వారు ఆర్.ఓ.పి యొక్క ప్రాముఖ్యత గురించి మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ – ఆర్.బి.ఎస్.కే డాక్టర్ ఎస్. రమేష్ గారు మాట్లాడుతూ డి.ఈ.ఐ.సి లో సేవలను అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరములను అందరూ సద్వినియోగం చేసుకోమని కోరారు. తమ పిల్లలకు అవసరమైన చికిత్స తీసుకున్నట్లయితే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇచ్చినవారము అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి డాక్టర్ కె.రాఘవేంద్ర రెటినో సర్జన్ పుష్పగిరి ఐ హాస్పిటల్, డాక్టర్ వెంకటయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆప్తమాలజీ రిమ్స్, సూర్య ప్రకాష్ మేనేజర్ పుష్పగిరి ఐ హాస్పిటల్, నవీన్ కుమార్ మేనేజర్ ఆర్.బి.ఎస్.కే/ డి.ఈ.ఐ.సి కడప సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల తీరుపై కలెక్టర్‌కు వినతి

### రాష్ట్ర మాల మహానాడు రామాజీ వర్గం ర్యాలీతో నిరసన...




కడప, మేజర్‌న్యూస్ : తరతరాలుగా ఇబ్బందులకు గురవుతున్న దళిత వర్గాలను మేల్కొలుపుతూ రెవెన్యూ అధికారుల తీరుపై సోమవారం రాష్ట్రం మాల మహానాడు రామాజీ వర్గం ఆధ్వర్యంలో కడప నగరం అంబేద్కర్ సర్కిల్ నుండి భారీ ర్యాలీతో కలెక్టర్ రేట్ వద్ద నిరసన తెలిపి కలెక్టర్ కు వినతిపత్రం రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామాజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ లు ఇచ్చారు. సోమవారం ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామాజీ ఇమ్మానియేల్ మాటాడుతూ దళితుల భూముల పట్ల కడప జిల్లా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పెత్తందారులకు పెట్టుబడుదారులకు అమ్ముడుపోయి లంచాలు తీసుకుంటు కడప జిల్లా రెవెన్యూ అధికారులు దళిత బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు అని మాట్లాడారు. అనంతరం రాష్ట్ర మాల మహానాడు రామాజీవర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా రెవెన్యూ అధికారుల తీరు సరిగా లేదని దళితులకు న్యాయం జరిగే వరకు ర్యాలీలతో నిరసనలతో కార్యక్రమాలు చెప్పడతామన్నారు. అన్ని మండలాలలో దళితుల భూములు అగ్రవర్ణాల వారు దౌర్జన్యాలతో లాక్కోవడం చాలా దూర్మార్గమన్నారు. దళితుల భూములు ఇలా జరుగుతూ ఉంటే మండల రెవిన్యూ అధికారులు తగు న్యాయం జరగడం లేదని మండ పడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నం పాటి వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వినయ్ సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉల్లి కిరణ్, రాయలసీమ అధ్యక్షులు మేకల ఓబులేసు, రాయలసీమ రాష్ట్ర మాలమహానాడు సోషల్ మీడియా అధ్యక్షులు సికె.కుమార్, కడప జిల్లా గౌరవ అధ్యక్షులు చింతల గోపాల్,ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు పెన్నెం సుధాకర్, ఆళ్లగడ్డ ఉపాధ్యక్షులు నాగేల్ల కరుణాకర్, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి పల్లోలి ఓబులేసు, ఆర్లగడ్డ జాయింట్ సెక్రెటరీ బండి విజయ్ , ఆళ్లగడ్డ కోశాధికారి గుర్రం సామేలు, బండి నిత్యమ్మ, అల్లూరి రాజశేఖర్, పోలా సుజాత, కమటం నాగేష్, పుట్ట తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వం నమోదు తో ఐదు లక్షల ప్రమాద బీమ

### 12వ వార్డు కౌన్సిలర్ బాబుల్



కమలాపురం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని 12 వ వార్డు కౌన్సిలర్ బాబుల్ తెలిపారు సోమవారం నగర పంచాయతీలోని బి డి కాలనీ 20వ బూత్ నందు 12వార్డ్ కౌన్సిలర్ షైక్ బాబుల్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి,%మీాూ% పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదును ప్రారంభించామన్నారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని వారితో పాటు ప్రజలు కూడా సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు సభ్యత్వ నమోదు చేయించుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమాను టిడిపి చెల్లిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని వారు కోరారు సభ్యత్వ నమోదు .ఈ కార్యక్రమంలో ఐటీడీపి టీం సభ్యులు బాబా ఫకృద్దీన్, నరసింహాచారి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# సృజనాత్మ కథను వెలికి తీసేందుకే చిత్రలేఖన పోటీలు

### గ్రంథాలయ అధికారి ఎస్ అమీరుద్దీన్



కడప,మేజర్ న్యూస్ : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప వారి ఆధ్వర్యంలో ఈరోజు సోమవారం ఉదయం మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్, కడప నందు కడప నగరంలోని 8,9,10 వ తరగతి విద్యార్థులకు "చదవడం %-% చూడడం" అనే అంశం మరియు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు "మత్తు పదార్థాలు %-% సమాజంపై వాటి దుష్ప్రభావం" అనే అంశం పై వకృత్వ పోటీలు నిర్వహించబడినవి. ఉపాధ్యాయులు .కీర్తి కుమార్ మరియు .సమీర్ బాష పాల్గొని పోటీలను నిర్వహించి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సాయంత్రం 3.30 గంటలకు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్, కడప నందు కడప నగరంలోని 6,7 వ తరగతి విద్యార్థులకు "ఏదైనా మొక్క" అనే అంశంపై, "8,9,10 వ తరగతి విద్యార్థులకు "సేదతీరుతున్న జింక" అనే అంశం మరియు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు "కోడిపిల్లలు" అనే అంశం పై చిత్రలేఖన పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చదలవాడ వెంకటేష్, ప్రొఫెసర్, ఫైన్ ఆర్ట్స్ విభాగము, యోగివేమన విశ్వవిద్యాలయం వారు పాల్గొని పోటీలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి %జా%.అమీరుద్దీన్ ముఖ్య అతిథి గా హాజరైన ప్రొఫెసర్ చదలవాడ వెంకటేష్ ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం మరియు గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం గ్రంథాలయ శాఖలో వ్యాసరచనలు

### గ్రంథాలయ అధికారి ఎస్ నాగాంజలి



కమలాపురం మేజర్ న్యూస్ : నగర పరిధిలోని గ్రంథాల యం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా సోమవారం గ్రంథాలయ శాఖ గురించి విద్యార్థులకు పితామహుడు అయ్యంగి వెంకటరమణ గురించి విద్యార్థులకు బోధించడం జరిగిం దని ఆమె అన్నారు అలాగే వివేకానంద స్కూల్ ఆవరణంలో విద్యా ర్థులకు వ్యాసరచనపోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారి ఎస్ నాగాంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.